విషయం ఒకటే ఐనా..
నచ్చనోడు చెప్తే రాద్ధాంతం..
నచ్చినోడు చెప్తే మాత్రం అదో వేదాంతం..
ఇదే..
నేటి లోకం తీరు..



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

సోమవారం, 12 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 62

## స్వతంత్రానంతరం దేశ చరిత్రను
# చెరిపివేసేందుకు కుట్రలు


### - సోమనాథ్ శౌర్వ యాత్రలో మోదీ



**గుజరాత్:** స్వాతంత్రత్యానంతరం దేశ చరిత్రను చెరిపివేసేందుకు కొందరు కుట్రలు పన్నారని ఆరోపించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నిజమైన చరిత్రలోని హింస, ద్వేషం, ఉగ్రవాదాన్ని దాచిపెట్టి, సంపంద కోసం సోమనాథ్‌పై దాడి చేశారని చెప్పారని గుర్తు చేశారు. సర్దార్ పటేల్? సోమనాథ్ ఆలయాన్ని పునర్? నిర్మించాలని అనుకుంటే చాలా మంది అడ్డుకున్నారని విమర్శించారు. వెయ్యేళ్ల క్రితం దురాక్రమణదారులు ఈ ప్రాంతాన్ని సొంతం చేసుకున్నామని భావించారని, కానీ నేటికీ ఆలయంపై జెండా ఎగురుతుందన్నారు. ఇదే భారత శక్తి సామర్థ్యాలను, బలాన్ని ప్రపంచానికి చాటి చెపుతుందని అన్నారు. గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయంలో నిర్వహించిన స్వాభిమాన్? పర్వ్? కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."గజినీ నుంచి ఔరంగజేబ్ వరకు అనేక మంది సోమనాథ్? ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అచ్చం అలాగే మన దేశాన్ని నాశనం చేసేందుకు విదేశీ దురక్రామణదారులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. కానీ వారు సోమనాథ్?ను, భారత్‌ను ఏం చేయలేరు. 1,000 ఏళ్ల క్రితం మన పూర్వీకులు సోమనాథ్ ఆలయం కోసం వారి ప్రాణాలను అర్పించారు. దురాక్రమణదారులు ఆలయాన్ని ధ్వంసం చేసి విజయం సాధించామని అనుకున్నారు. కానీ వెయ్యేళ్ల తర్వాత కూడా సోమనాథ్ ఆలయంపై ఇంకా జెండా ఎగురుతూనే ఉంది. భారత అస్థిత్వానికి, గౌరవానికి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్? అనేది ప్రతీక. ఒకవేళ సోమనాథ్? ఆలయం సంపద కోసమే అయితే, మొదటి సారి జరిగింది సరిపోయేది. కానీ ఆలయంపై పదేపదే దాడి చేసి దేవుడిని అపవిత్రం చేశారు. సోమనాథ్? స్వాభిమాన్ యాత్రకు వెయేళ్లు, ఆలయ పునర్ నిర్మాణానికి 75 ఏళు పూర్తయ్యాయి. సోమనాథ్? ఆలయ చరిత్ర కేవలం విధ్వంసం, ఓటమి గురించే కాదు. ఇది పునర్?నిర్మాణం, విజ యానికి సంబంధించిన కథ. కొందరు దురాక్రమణ దారులు చరిత్రను ప్రయత్నిం చారు. కానీ సోమనాథ్ ఆలయం ఇప్పటికీ బలంగా నిలబడింది. అలాంటి సోమనాథ్? ఆలయ ట్రస్ట్? ఛైర్మన్?గా సేవలందించే అవకాశం రావడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. వెయ్యి మంది విద్యార్థులు 72 గంటల పాటు నిరంతరాయంగా ఓంకార మంత్రాన్ని పటించారు.

## మేడారానికి తరలివెళ్తున్న
# భక్త జనం

### - వనదేవతల సన్నిధిలో భారీ రద్దీ!



**ములుగు:** సమ్మక్క-సారలమ్మ ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర. సంక్రాంతి పండుగ సెలవులు ప్రారంభం కావడంతో మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు భక్తులు ముందుగానే తరలివెళు న్నారు. దీంతో మేడారంలోని గద్దెల ప్రాంగణంతోపాటు జంపన్న వాగు పరిసరాలు భక్తుల తో కిటకిటలాడు తున్నాయి. వాస్తవానికి జనవరి 28 నుంచి 31 వరకూ మహాజాతర కొనసా గనుంది. కానీ, అప్పటికి విపరీతమైన రద్దీని దృష్టిలో ఉంచుకొని వనదేవతలకు ముందస్తు మొక్కు లు చెల్లించుకుంటున్నారు భక్తులు.భక్తుల జంపన్న వాగులో పుణ్యస్నానం ఆచరించిన తర్వాత సమ్మక్క-సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దె వద్దకు చేరుకొని పుసుకు, కుంకుమ సమర్పి స్తారు. అలాగే వనదేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) తూకంలో సమర్పించి మొక్కులు చెల్లించు కుంటారు. మేడారం వైపు వేలాది వాహనాలు రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ములుగు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. వస్రా, తాడ్వాయి పాయింట్ల వద్ద అదనపు బలగాలను మోహరించారు.గతంలో తలెత్తిన ఇబ్బందు లు దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుం టున్నామని అధికారులు తెలిపారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులతో పాటు గద్దెల వద్ద క్యూలైన్లను పర్యవేక్షిస్తున్నారు. బస్టాండ్ తో పాటు ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా పోలీసులకు, వాలంటీర్లకు, అధికారులకు భక్తులు సహకరించాలని ఆలయ సిబ్బంది కోరుతున్నారు. ఈ రోజు(ఆదివారం) తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క మేడారాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

## రాజకీయాల్లో కుటుంబ వారసత్వం
# నేను ప్రోత్సహించను



**హైదరాబాద్ :**పరిపాలనాపరంగా రాష్ట్రాలుగా విడిపోయినా, తెలుగు ప్రజలంతా కలిసి మెలిసి ఉన్న దృష్ట్యా తెలంగాణ రాజధాని హైదరాబాద్ తరహాలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కూడా అభివృద్ధి చెందుతోందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణంలో హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబురాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, ఎంపీ కె.లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు, ప్రముఖ సినీ నటులు బ్రహ్మానందం, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, ప్రకాశ్ గౌడ్, ముప్పవరపు ఫౌండేషన్ అధ్యక్షుడు హర్షవర్ధన్, స్వర్ణ భారత్ ట్రస్టు ట్రస్టీ దీపా తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన "ముప్పవరపు ఫౌండేషన్ణ' భవనం ప్రారంభోత్సవం చేశారు.ఇద్దరు సీఎంలు అంగీకరించారు : సంక్రాంతి పండుగ మన జీవితాల్లో నవ్య క్రాంతి తీసుకురావాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షిం చారు. మూలాల్లోకి వెళ్లి బంధు, మిత్రులతో కలిసి సామూహికంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన మాతృ భాష తెలుగు సంరక్షణ కోసం ఇటీవల దివంగత రామోజీరావు జయంతి వేళ ఆయన గుర్తుగా పరిపాలన తెలుగులో చేయాలని ఇరు రాష్ట్రాల సీఎంలకు సూచించానని వెంకయ్య నాయుడు తెలిపారు. ప్రసంగాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో కొనసాగాలన్న సూచన మేరకు ఇద్దరు సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి అంగీకరించారని గుర్తు చేశారు. తాజాగా ఒక సమీక్షలో కలెక్టర్ ఆంగ్లంలో మాట్లాడబోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారించి తెలుగులో మాట్లాడించారని గుర్తు చేశారు. రాజకీయాల్లో కుటుంబ వారసత్వం తాను ప్రోత్సహించబోనని, అందుకే తన పిల్లలను రాజకీయాల్లోకి తీసుకురాలేదని స్పష్టం చేశారు."మన భవిష్యత్ బాగుండాలంటే ప్రకృతితో కలిసి జీవించాలి. మన పండగలన్నీ కూడా ప్రకృతితో ముడిపడి ఉన్నాయి. పంటలన్నీ ఇంటికి చేరే రోజుల్లో సంక్రాంతి పండగ ఏర్పాటు చేశారు. ఈ మధ్య వాతావరణ మార్పుల వల్ల రుతువులు మారుతున్నట్లు ఉంది. మనుషులు మారుతున్నట్లే రుతువులూ మారుతున్నాయి. ఎన్ని మారినా మన సంస్కృతి- సంప్రదాయాలు కాపాడుకోవాలి. తెలుగులో చక్కని పిలుపులు ఉన్నాయి. సోదరుడిని బ్రోకర్ అని పిలిచినట్లు బ్రో అని అంటున్నారు. మదర్ ఇన్‌లా, ఫాదర్ ఇన్‌లా అని అంటున్నారు. ఇది మారాలి." - ముప్పవరపు వెంకయ్యనాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి

## తెలంగాణకు 'చలి'గండం



**హైదరాబాద్ :**రానున్న 3 రోజులు గజగజలు మరింత తీవ్రంరాష్ట్రంలో చలి చంపేస్తోంది. శీతల గాలులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతు న్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. రాత్రి నుంచి ఉదయం వరకు చలి వణికిస్తుంటే, ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల మధ్య శీతల గాలులు పంజా విసురుతున్నాయి. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్?లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి జిల్లా కోహీర్?లో 7.9 డిగ్రీల సెల్సియస్ ఉండగా, 8 జిల్లాల్లో 10.1 డిగ్రీల నుంచి 11 డిగ్రీల మధ్య, 12 జిల్లాల్లో 10 డిగ్రీల్లోపు, మిగిలిన జిల్లాల్లో 11.1 నుంచి 14 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## మంత్రి పొంగులేటి
# కీలక వ్యాఖ్యలు

### - ఇక నుంచి ఇద్దరు ఎమ్మార్వోలు



**పెద్దపల్లి జిల్లా :** తెలంగాణలోని ప్రధాన పట్టణాల్లో పరిపాలనను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జనాభా ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఇకపై అదనపు తహశీల్దార్లను నియమించనున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒకటిన్నర లక్షల నుండి రెండు లక్షల జనాభా ఉన్న పట్టణాలు అనేకం ఉన్నాయి. ఇంత భారీ జనాభాకు కేవలం ఒక్కరే తహశీల్దార్ ఉండటం వల్ల రెవెన్యూ సేవల్లో జాప్యం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించింది.భూముల సర్వేలు, ధరణి సమస్యలు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనను త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదించనున్నారు. తద్వారా పట్టణాల్లో పనుల భారం తగ్గి, సామాన్యులకు త్వరగా సేవలు అందుతాయి. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల వల్లే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.పెద్దపల్లి సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపక్ష నేత కేటీఆర్ పైన కూడా ఘాటు విమర్శలు చేశారు. వరుస ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని తిరస్కరిస్తున్నా.. మున్సిపల్ ఎన్నికల్లో గెలుస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. సొంత కుటుంబంలోని ఆడబిడ్డకు న్యాయం చేయలేని వారు, రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు.


## ఎంపీ హెచ్చరించినా పట్టించుకోరా
## రేవంత్ సర్కార్‌పై ఈటల ఫైర్



**హైదరాబాద్ :**తెలంగాణలో శాంతిభద్రతల పరిస్థితిపై విపక్షాలు, ప్రజాసంఘాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భూ మాఫియా గుండాల ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని పలువురు నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏకశిల నగర్‌లో జరిగిన ఘోరమైన దాడి ఈ పరిస్థితికి అద్దం పడుతోందని విమర్శిస్తున్నారు.హైదరాబాద్ శివార్లలోని ఏకశిల నగర్‌లో భూ వివాదం నేపథ్యంలో రౌడీ మూకలు విచక్షణా రహితంగా కత్తులతో దాడికి తెగబడటం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేసిన ఆయన.. ఏకశిలా నగర్ లో భూ మాఫియా సాగించిన దౌర్జన్యాన్ని ప్రస్తావి స్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించా యనడానికి ఏకశిలా నగర్ ఘటన ఒక పరాకాష్ట అని మండిపడ్డారు.'తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. భూ మాఫియా గుండాల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి.మాఫియా సాగించిన దౌర్జన్యాన్ని ప్రస్తావి స్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సామాన్య ప్రజల రేవంత్ రెడ్డి ఏలుబడిలో భూ మాఫియా రౌడీలు బహిరంగంగా ప్రజల ప్రాణాలు తీయడానికి కత్తులతో విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నా నిచ్చేస్టులై చూస్తున్న యంత్రాగం.. మాఫియాకు కొమ్ము కాస్తూ ప్రజల సైతం పణంగా పెడుతున్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల పనితీరుకు, చేతకాని తనానికి పరాకాష్ట ఏకశిలా నగర్లో జరిగిన దాడి.

## ఏపీ ప్రభుత్వం
# సరికొత్త నిర్ణయం

**అమరావతి, జనవరి11 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణంగా అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెడుతుంటాయి. గతంలో రైల్వేకి ప్రత్యేక బడ్జెట్ ఉండేది. ఇప్పుడు దాన్ని కూడా ఆర్థిక బడ్జెట్‌లో కలిపేశారు. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ మాత్రం మరో రంగానికి ప్రత్యేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టే ఆలోచన చేస్తుంది. ఇకపై ప్రతి ఏటా నీటి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించుకుంది.రాష్ట్రం ప్రభుత్వం తొలిసారి నీటి నిర్వహణకు గాను నీటి బడ్జెట్‌ను రూపొందించనుంది. 2026-27 నీటి సంవత్సరానికి గాను, జలవనరుల శాఖ ఈ బడ్జెట్‌ను సిద్ధం చేసింది. ఈ బడ్జెట్ ప్రకారం 2026-27 నీటి సంవత్సరానికి (జూన్ 1 నుంచి మే 31 వరకు) రాష్ట్రానికి 1,565 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని అంచనా వేయగా, ఏడాది పాటు రాష్ట్రానికి పలు రంగాలకు సంబంధించి 1,490 టీఎంసీలు వినియోగిస్తారని తేల్చారు. దీంతో 75 టీఎంసీల నీటి మిగులు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ నీటి బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో నీటి వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.సాధారణంగా నీటి లభ్యతను లెక్కించడానికి.. గత సంవత్సరాల నీటి సరఫరా తీరును ఆధారంగా చేసుకుంటారు. జిల్లాల్లో నీటి అభివృద్ధి మండలి సమావేశాల్లో, తుంగభద్ర వంటి బోర్డుల్లో ముందుగానే నీటి అంచనాలను లెక్కిస్తారు. వాతావరణ అంచనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ పద్ధతిలో లెక్కించినప్పుడు, రాష్ట్రంలోని నదుల ద్వారా వచ్చే నీటి సంవత్సరంలో రాష్ట్రానికి 1,565 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని అంచనా వేశారు.



## ఇంకా మూడేళ్ల అధికారం ఉంది
## ఇప్పటికైనా మంచి పనులు చెయ్



**హైదరాబాద్ :**బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. గులాబీ కండువా కాప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు తెలంగాణపై ఇష్టంతో పనిచేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 2014కు ముందు కరెంటు పరిస్థితి ఎలా ఉండేది.. కేసీఆర్ వచ్చాక ఎలా మారిందో గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కరెంట్ సమస్యలు పరిష్కరించి.. అందరికీ నాణ్యమైన విద్యుత్ అందజేశారని గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు, పార్కులు కట్టుకున్నామని పేర్కొన్నారు. మన రాష్ట్రం, మన ప్రజల కోసం పనిచేశామనిచెప్పారు. కరోనా సమయంలో కూడా 40 లింక్ రోడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కేసీఆర్ వినియోగించుకున్నారని అన్నారు. ప్రజలకు అలివికాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు.కేసీఆర్ ప్రజలకు మంచి చేశారు కాబట్టే ఆయన్ను ప్రజలు మరిచిపోలేకపోతున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధితో భూముల ధరలు పెరిగాయని అన్నారు. అప్పట్లో రూ.5లక్షలు ఉన్న భూమి.. 30 నుంచి 50 లక్షలకు పెరిగిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ స్తంభించిందని పేర్కొన్నారు. రెండేళ్లలో రియల్ ఎస్టేట్‌ను తొక్కిపెట్టాడని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో భూముల రేట్లు తగ్గాయని అన్నారు. కళ్ల ముందటే ప్రజల ఆస్తి కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆస్తులు, బంగారం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రజలు మోసగాళ్లనే నమ్ముతారని రేవంత్ ఆరోజే చెప్పాడని అన్నారు.ప్రజలకు అలివికాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**చేగుంట జనవరి 11 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం కరీంనగర్ గ్రామానికి చెందిన సుల్ల లావణ్య భాస్కర్ కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేగుంట మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి చోరువుతో వచ్చిన 10,5 00 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును.బి ఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఊరడి యాదగిరి యాదవ్, రాంపూర్ సర్పంచ్ నాగమణి సుదర్శన్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ యాదవ్,కలిసి చెక్కును అందించడం జరిగింది.

# చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్టాలిన్ నర్సింలుకి సన్మానం




**చేగుంట జనవరి 11 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం చేగుంట పట్టణానికి చెందిన స్టాలిన్ నర్సింలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైనందుకు చేగుంట బోనాల ఆటో యూనియన్ సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది . వారు మాట్లాడుతూ మా స్టాలిన్ నరసింహులు కి చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోస్ట్ ఇచ్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు మన దుబ్బాక ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు, నరసింహులు మాలో ఒకడిలా ఉండేవాడు మాతోపాటు ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు కాంగ్రెస్ పార్టీ నుండి ఇంత మంచి పదవి రావడం మాకు ఎంతో సంతోషకరంగా ఉంది అని అన్నారు.మా స్టాలిన్ నరసింహులు కి ఇంక మంచి మంచి పోస్టులు రావాలి ప్రజలకు సేవ చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేకల రవి కట్ట శ్రీనివాస్ గౌడ్ రాజు శ్రీకాంత్ సురేష్ పాల్గొనడం జరిగింది

# జిల్లాలో సత్ఫలితాలు నిచ్చిన దుప్పట్ల సేకరణ పంపిణీ డ్రైవ్ కలెక్టర్


- 17 బీసీ హాస్టల్స్ కు,06 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ కు
- జిల్లాలో మొత్తం 2498 బ్లాంకెట్స్ పంపిణీ
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చలి నుండి రక్షణగా దుప్పట్ల అందించిన
- జిల్లా అధికారులకు ,వారి సిబ్బందికి కృతజ్ఞతలు.కలెక్టర్
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు.
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జనవరి 11 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
జిల్లాలో సత్ఫలితాల నిచ్చిన దుప్పట్ల సేకరణ పంపిణీ డ్రైవ్ జిల్లా కలెక్టర్కు నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే జిల్లా అధికారులు, వారి సిబ్బందినీ పూల బొకేలు స్వీట్ బాక్సులకు బదులుగా విద్యార్థులకు చలినుంచి రక్షణగా ఉండేందుకు, పంపిణీ చేయడానికి తీసుకురావాలని కోరడం జరిగిందనీ తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగింది. ఇప్పటివరకు 249 ఇయర్ దుప్పట్లను జిల్లా అధికారులు, వారి సిబ్బంది, కొన్ని స్వచ్ఛంద సంస్థలు జిల్లా కలెక్టర్కు దుప్పట్లు అందించారని తెలిపారు. వెంటనే 17 బీసీ, ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లోను, 15 56 విద్యార్థులకు , 6 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో 932 మరి విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఇంత గొప్పగా స్పందించి, పెద్ద ఎత్తున బ్లాంకెట్ అందించిన మండల జిల్లా అధికారులకు వారి సిబ్బందికి, స్వచ్ఛంద సంఘాలకు, సామాజిక బాధ్యత తెలిసిన వ్యక్తులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు

# కిష్టారెడ్డిపేటను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలి : 2వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.

**- కాంగ్రెస్ పార్టీ నుడి పూర్తి మద్దతు తెలిపిన అమీన్‌పూర్ జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దండు రమేష్ యాదవ్**




**అమీన్‌పూర్, జనవరి: 11 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
నగరం నలుమూలలా విస్తరిస్తున్న (జిహెచ్ఎంసి) పరిధిలో అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేటను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేయడం తీవ్ర అన్యాయమని, ఇది అధికారుల వివక్షకు నిదర్శనమని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.?అమీన్‌పూర్‌పై అధికారుల వివక్ష ఎందుకు??ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, జిహెచ్ఎంసి పరిధిలో అనేక ప్రాంతాల్లో కేవలం 20 వేల ఓటర్లతోనే డివిజన్‌లను ఏర్పాటు చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. అటువంటప్పుడు, అమీన్‌పూర్ మండలంలోని ఎనిమిది పంచాయితీలను కలుపుకుని, కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయడంలో జాప్యం ఎందుకని వారు ప్రశ్నించారు.?కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు?ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జరుగుతున్న ఈ దీక్షకు అమీన్‌పూర్ జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దండు రమేష్ యాదవ్ తన బృందంతో కలిసి హాజరై సంఘీభావం ప్రకటించారు.?ప్రజల హక్కుల కోసం పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.?ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, కిష్టారెడ్డిపేట డివిజన్ ఏర్పాటుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.?ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఏ ఐ పి సి జిల్లా అధ్యక్షులు సైదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుధాకర్, జయవర్ధన్, రాజశేఖర్, నరేష్, సాయి గౌడ్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు తమ ఆందోళన ఆగదని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు....

# పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆశీస్సులతో తెల్లాపూర్ కార్పొరేటర్ సీటు తనకే వస్తదని ఆశిస్తున్న కోటే హరీష్

**- మా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని బి ఆర్ ఎస్ పార్టీ బ్యానర్లో కచ్చితంగా వేస్తామంటున్న కోటే హరీష్**






**రామచంద్రపురం జనవరి: 11 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజా బాంధవుడు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి వెన్నంటే ఉంటూ, వారి అడుగుజాడల్లో నడుస్తున్న కోటే హరీష్ (బి.ఆర్.ఎస్.వి) యూత్ వైస్ ప్రెసిడెంట్, (పటాన్‌చెరు నియోజకవర్గం) తెల్లాపూర్ జిహెచ్ ఎంసి సేవలో నిరంతరం నిమగ్నమై ఉన్నారు.గూడెం మహిపాల్ రెడ్డి గారి నాయకత్వంపై గట్టి నమ్మకంతో, పార్టీ పట్ల విధేయతతో పనిచేస్తున్న కోటే హరీష్, రాబోయే ఎన్నికల్లో తెల్లాపూర్ కార్పొరేటర్ సీటును ఆశిస్తున్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉండటం, నిరంతరం యువతను సమన్వయం చేసుకుంటూ సాగుతున్న ఆయనకు ఈసారి అవకాశం దక్కుతుందనే ధీమాను తన అనుచర వర్గం వ్యక్తం చేస్తోంది.ఈ సందర్భంగా కోటే హరీష్ మాట్లాడుతూ: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు మాకు కేవలం నాయకుడు మాత్రమే కాదు, ఒక మార్గదర్శి. మా 'బాస్ఞ ఆశీస్సులతో తెల్లాపూర్ జి హెచ్ ఎం సి ని మోడల్ జిహెచ్ఎంసి గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. పార్టీ అధిష్టానం మరియు ఎమ్మెల్యే గారు నా కష్టాన్ని గుర్తించి, తెల్లాపూర్ సేవ చేసే అవకాశం కల్పిస్తారని ఆశిస్తు న్నాను. ఎమ్మెల్యే గారి ఫోటో మా గుండెల్లో ఉంటుంది, ఆయన ఆశీస్సులే మాకు శ్రీరామరక్ష."తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ, నియో అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోటే హరీష్ కోరారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**-వరదరాజ స్వామిని దర్శించుకున్న నీలం మధు ముదిరాజ్..**
**- స్వామివారికి ప్రత్యేక పూజలు..**
**- ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు..**





**పటాన్ చెరు జనవరి: 11 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత అలవడుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం గజ్వేల్ నియజకవర్గం మార్కుక్ మండలం వరదరాజు పురం గ్రామంలో వరదరాజ స్వామి ఆలయంలో జరుగుతున్న లక్ష్మీ నారాయణ హావనం, లక్ష్యపుష్పార్చన కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి గార్లతో కలిసి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ వరదరాజా స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిష్టయ్య, ఆలయ కమిటీ చైర్మన్ ప్రొద్దుటూరి గోపాలకృష్ణ, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కనకయ్య గౌడ్, నాయకులు విజయ్ మోహన్, నర్సింలు,రవి,భగవాన్,మల్లేష్, స్వామి, అర్జున్, శేఖర్, మధు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించింది.. అమీన్‌పూర్‌లో 4 డివిజన్లు ఏర్పాటు చేయాల్సిందే: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**ဝకిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయకపోతే 'ఛలో బల్దియా'**
**రిలే నిరాహార దీక్షలకు ఎమ్మెల్యే సంపూర్ణ మద్దతు**
**సంక్రాంతి తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం**







**అమీన్ పూర్ జనవరి : 11 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బల్దియా డివిజన్ల ఏర్పాటు ప్రక్రియలో శాస్త్రీయత లోపించిందని, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా డివిజన్ల విభజన జరిగిందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మండిపడ్డారు. కిష్టారెడ్డిపేటను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి, దీక్షలో కూర్చున్న వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసం తెల్లాపూర్, అమీన్‌పూర్, బొల్లారం మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేస్తూ ఆరు డివిజన్లను ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే, క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించకుండా కేవలం గూగుల్ మ్యాప్స్ ఆధారంగా విభజన చేయడం సరికాదన్నారు. 1,20,000 ఓటర్లు, మూడు లక్షల జనాభా ఉన్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.పరిపాలన వికేంద్రీకరణ జరగాలంటే ప్రతి 25 వేల నుండి 30 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఉండాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి హెచ్చరిక – 'ఛలో బల్దియా'?అమీన్‌పూర్ పరిధిలో వెంటనే మరో రెండు నూతన డివిజన్లను ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో వేలాది మంది ప్రజలతో కలిసి హైదరాబాద్‌లోని బల్దియా ( జిహెచ్ఎంసి) ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై ప్రభుత్వం మరియు బల్దియా కమిషనర్‌కు వినతిపత్రాలు అందించామని, ప్రభుత్వం స్పందించకపోతే సంక్రాంతి తర్వాత అఖిలపక్షంతో సమావేశమై తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ సర్పంచులు,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష బృందం సభ్యులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డి పేట లో 'అక్రమ' జోరు టౌన్ ప్లానింగ్ 'మామూలు' తీరు!

- నిబంధనలు తుంగలో తొక్కి అదనపు అంతస్తుల నిర్మాణం
- అనుమతులు ఒకలా.. నిర్మాణాలు మరోలా!
- బిల్డర్లతో చేతులు కలిపిన టౌన్ ప్లానింగ్ విభాగం?
- చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహంలి






**అమీన్‌పూర్, జనవరి: 11 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని కిష్టారెడ్డిపేట్ అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ఇక్కడ భవన నిర్మాణ నిబంధనలు గాలికొదిలేసి, అదనపు అంతస్తుల నిర్మాణం యధేచ్ఛగా సాగుతోంది. సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటేనే నోటీసులతో హడావుడి చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు, భారీ బహుళ అంతస్తుల అక్రమ కట్టడాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**– అనుమతులు గోరంత.. నిర్మాణాలు కొండంత!**
కిష్టారెడ్డిపేట్ పరిధిలో వెలుస్తున్న చాలా భవనాలకు జీం2 అనుమతులు తీసుకుని, వాస్తవానికి ఐదు నుంచి ఆరు అంతస్తుల వరకు నిర్మిస్తున్నారు. సెట్ బ్యాక్స్ నిబంధనలను బిల్డర్లు పూర్తిగా విస్మరిస్తున్నారు. ఇరుకైన రోడ్లు ఉన్న ప్రాంతాల్లో కూడా భారీ అపార్ట్‌మెంట్లు నిర్మించడంతో భవిష్యత్తులో ట్రాఫిక్, డ్రైనేజీ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అగ్నిమాపక యంత్రాలు కూడా వెళ్లలేని విధంగా కట్టడాలు సాగుతున్నా అధికారులు స్పందించకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'మామూళ్ల' పంపిణీ జరుగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**– అధికారుల అండదండలతోనే బిల్డర్ల ఆగడాలు**
టౌన్ ప్లానింగ్ విభాగంలోని కొందరు క్షేత్రస్థాయి అధికారులు బిల్డర్లతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు సమాచారం. నిర్మాణం ప్రారంభ దశలో ఉన్నప్పుడే ఫిర్యాదులు చేసినా, మొక్కుబడి నోటీసులతో కాలయాపన చేస్తూ నిర్మాణం పూర్తయ్యేలా సహకరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణం కోసం కావాల్సిన కనీస స్థల విస్తీర్ణం లేకపోయినా, తప్పుడు పత్రాలతో అనుమతులు పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**– ముప్పు పొంచి ఉన్నా.. పట్టించుకోరా**
నిబంధనలకు విరుద్ధంగా కడుతున్న ఈ భవనాల నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పునాదుల సామర్థ్యానికి మించి అదనపు అంతస్తులు వేయడం వల్ల భవనాలు కుప్పకూలే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు లేదా చిన్నపాటి భూకంపాలు వచ్చినప్పుడు ఈ అక్రమ కట్టడాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంది.

**– ఉన్నతాధికారులు స్పందించాలి..**
కిష్టారెడ్డిపేట్ లో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన భవనాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపాలిటీ ఓటర్ జాబితా పరిశీలించిన కలెక్టర్

- ఆదివారం జిల్లా కేంద్రంలో గల మున్సిపాలిటీని సందర్శించి ఓటర్ జాబితాను కలెక్టర్ పరిశీలించారు.






**మెదక్ జనవరి 11 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ ఏ సమయంలోనైనా విడుదల కావచ్చని దానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. ఓటర్ జాబితా తయారీలో ఎన్నికల నిబంధనలను పాటించినట్లు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమస్యలకు తావు లేకుండా విధులు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి టౌన్ ప్లానింగ్ అధికారి భూపతి, మేనేజర్ భవాని, ప్రభాకర్ సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రేశంలో 'రెగ్యైన్ ఫిజియోథెరపీ' కేంద్రం ప్రారంభం

- ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్ మెట్టు కుమార్,
- బి ఆర్ ఎస్ ఐలాపూర్ మాణిక్ యాదవ్
- స్థానికులకు అందుబాటులోకి అత్యాధునిక వైద్య సేవలు





**పటాన్‌చెరు, జనవరి 11: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు మండల్ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన 'రెగ్యైన్ ఫిజియోథెరపీ సెంటర్ణ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్, బి ఆర్ ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ మరియు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు ముఖ్య అతిథులుగా హాజరై, రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు.అందుబాటులో నాణ్యమైన చికిత్స
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను దగ్గర చేయాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు.
చికిత్సలు: వెన్నునొప్పి, మోకాళ్ల నొప్పులు, కండరాల సమస్యలు మరియు ప్రమాదాల తర్వాత అవసరమయ్యే పునరావాస (రెహబిలిటేషన్) చికిత్సలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.
సౌలభ్యం: మరియు పరిసర గ్రామాల ప్రజలు మెరుగైన వైద్యం కోసం ఇంద్రేశం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇక్కడే తక్కువ ఖర్చుతో చికిత్స పొందవచ్చని సూచించారు.సిబ్బందికి అభినందనలువైద్య పరికరాలను పరిశీలించిన అనంతరం, సెంటర్ నిర్వాహకులను మరియు సిబ్బందిని నాయకులు అభినందించారు. రోగులకు మెరుగైన సేవలందించి, సెంటర్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంద్రేశం గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువత మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. చివరగా సెంటర్ నిర్వాహకులు అతిథులకు కృతజ్ఞ తలు తెలపడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు

- సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి
- ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు,




**మెదక్ జనవరి 11 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు
అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రి పగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా డయల్ 100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు.
శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

# కిష్టారెడ్డిపేట డివిజన్ ఏర్పాటు ప్రజల హక్కు దీక్షకు బిజెపి నేత ఎడ్ల రమేష్ సంపూర్ణ మద్దతు







**అమీన్‌పూర్, జనవరి 11: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని కిష్టారెడ్డిపేటను జిహెచ్ఎంసి ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు మద్దతు పెరుగుతో ంది. ఆదివారం ఈ దీక్షా శిబిరాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ సందర్శించి, దీక్షలో కూర్చున్న నాయకులకు మరియు ప్రజలకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ప్రజా ఆకాంక్షలను గౌరవించాలి?ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పరిధిలో భారీ జనాభా మరియు ఓటర్లు ఉన్నప్పటికీ, కేవలం రెండు డివిజన్లకే పరిమితం చేయడం శాస్త్రీయత లేని చర్య అని విమర్శించారు. కిష్టారెడ్డి పేటను కేంద్రంగా చేసుకుని నూతన డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల పరిపాలన ప్రజలకు చేరువవుతుందని, అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.అన్ని పార్టీల ఐక్య పోరాట?పార్టీలకు అతీతంగా కిష్టారెడ్డిపేట డివిజన్ సాధన కోసం నాయకులు చేస్తున్న ఈ పోరాటం అభినందనీయమని రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అఖిలపక్ష పోరాట సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# నార్సింగి శివాలయంలో పూజలు : బీజేపీ

- తొలిదాడి కి 1000 ఏళ్ళు పూర్తి



**పాపన్నపేట,జనవరి,11,మెదక్ టుడే న్యూస్:**
భాజపా పిలుపు మేరకు ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సోమనాథ్ స్వాభిమాన పర్వ్ 2026 కార్యక్రమంలో భాగంగా నార్సింగి గ్రామ శివారులో వెలిసిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమనాథ్ ఆలయం పై తొలిదాడి జరిగి 1000 ఏళ్ళు పూర్తయ్యాయని,ఘజనీ నుండి మొఘల్స్ వరకు ఆలయాన్ని ధ్వంసం చేసారని భాజపా శ్రేణులు మండిపడ్డారు. స్వాతంత్ర అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో పునర్నిర్మాణం జరగాగ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారని విమర్శించారు. నరేంద్ర మోడీ హయాంలో ఆలయాల భద్రతకు పెద్ద పీట వేస్తూ రాబోయే తరాలకు ధర్మ సంస్థాపన వారసత్వంగా అందిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణితి సోమశేఖర్,జిల్లా నాయకులు బికొండ రాములు,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు,నార్సింగి ఉపసర్పంచ్ శ్రీరామ్ నరేష్,మండల ప్రధాన కార్యదర్శులు లక్ష్మణరావు,నాగభూషణం ఉపాధ్యక్షుడు బొక్కల భాగేష్,ఓబీసీ మోర్చా నాయకులు వడ్ల భాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దహాతి జీవనం



కాల్ అందుకొని హడావుడిగా ఐసీయూలోకి పరుగులాంటి నడకతో దూసుకు వచ్చిన డాక్టర్ భవాని.. పేషంట్ ముఖంలోకి చూస్తూనే, నిశ్చేష్టురాలై నిలబడి పోయింది. ఆ పేషంట్ కళ్లు తనని చూస్తూనే, ఒక్కసారిగా కొత్తకాంతితో వింతగా మెరిసి.. మరుక్షణం అలాగే నిశ్చలంగా నిల్చిపోయాయి. కట్లు కట్టి ఉన్న తల, ముఖం, బట్టలూ.. అన్నీకూడా రక్తంతో తడిసిపోయి ఉన్నాయి.తల తిరుగుతుండగా నిలిచే శక్తిని కోల్పోయిన డాక్టర్ భవాని.. ఓ కుర్చీలో కూలబడిపోయింది. అప్పటికేఅక్కడికి చేరిన న్యూరోలాజికల్, ఇతర డిపార్ట్‌మెంట్ ఎక్స్‌పర్ట్స్ పేషంట్ కండిషన్‌ని తమతమ విధానాల్లో పరీక్షిస్తూ, పెదవి విరిచి..“సీమ్స్ టు బి బ్రెయిన్ డెత్! లెట్ అజ్ కన్‌ఫర్మ్!” అంటూ పేషంట్‌ని బ్రెయిన్ ఎమ్మారైకి, యాప్నియా టెస్ట్‌కీ, న్యూరలాజికల్ ఎగ్జామినేషన్స్‌కీ సిద్ధం చేసారు.అస్సలు ఏమాత్రం ఊహించని సంఘటన కావడంతో తీవ్రమైన దిగ్భ్రమకి లోనైపోతోంది భవాని.ఏమిటీ పరిస్థితి?! ఏనాడైనా పీడ కలలోనైనా ఊహించిందా?! తను ఇంతటి భయంకరమైన పరిస్థితిని?! డాక్టర్‌గా ఇన్నేళ్ల తన సర్వీసులో అనేక యాక్సిడెంట్ కేసులు చూసి ఉంది తను. కానీ, ఎన్నడూ ఇంతలా చలించి పోలేదు. తనలోని నవనాడులూ కుంచించుకు పోతున్నట్లు.. తలలోని నరాలు పగిలి పోతున్నట్లూ..శ్రీపతిరావు కదూ ఈ పేషంటూ.. కాకేం?! తను పొరబడే అవకాశం ఏమాత్రం లేదు! ఇంతటి భయంకరమైన యాక్సిడెంట్‌కి ఎలా గురైనట్లూ?!!ఇతర ఎక్స్‌పర్ట్స్‌తోపాటు తనుకూడా యాంత్రికంగా.. తడబడే అడుగులతో.. అన్యమనస్కంగా.. సీఈఓ ఛాంబర్‌లోకి నడిచింది భవాని.“సో.. ఇట్ ఈజ్ కన్‌ఫర్మ్‌డ్ దట్ ఇట్స్ ఏ బ్రెయిన్ డెత్‌కేస్” అంటూనే.. ఓ పక్కగా కూర్చుని ఉన్న పెద్ద మనిషిని “లెట్ మీ ఇంట్రొడ్యూస్ దిస్ జంటిల్‌మన్ టు యూ ఆల్. వీరు తిరుపతి గారు. చనిపోయిన వారి పేరు లాయర్ శ్రీపతిరావు. ఇద్దరూ లాయర్లే. ఇద్దరూ మంచి స్నేహితులట కూడా. వీరే పేషంట్‌ని ఇక్కడికి తీసుకువచ్చారు” అన్నాడు సీఈఓ.అన్ని తలలూ అటువైపు తిరిగాయి. తల తిప్పకుండా కళ్లు మూసుకుని, దుఃఖాన్ని ఆపుకొంటున్నాడు ఆయన. గుర్తుపట్టింది భవాని. తిరిగి చెప్పడం ప్రారంభించాడు సీఈఓ..“తన కారుకి ఒక ఇసుక లారీ గుద్దుకున్న కారణంగా పేషంట్ శ్రీపతిరావు గారు తీవ్రగాయాల పాలయ్యారు. ఆ విషయం వీరికి ఫోన్ ద్వారా తెలియడం.. వీరు వెంటనే స్పాట్‌కి వెళ్లి, తన స్నేహితుడిని దగ్గరలో ఉన్న ఓ విలేజ్ క్లినిక్‌లో ఫస్ట్ ఎయిడ్ చేయించి ఇక్కడికి తీసుకురావడం జరిగింది. అన్‌ఫార్చునేట్లీ.. వీ కుడ్ నాట్ సేవ్ హిమ్. యాక్సిడెంట్ కేస్ బుక్ చేసిన పోలీస్ అఫీషియల్స్ కూడా వస్తున్నారు.. దే ఆర్ ఆన్ ద వే! ఇక్కడ విశేషమేమిటంటే.. శ్రీపతిరావు గారు తన తదనంతరం తనఒకనాడు తనదైన ప్రత్యేక గది.. ఈనాడు కూడా అలాగే అత్యంత సుందరంగా అలంకరించి ఉంది. తనను శ్రీపతిరావు ముచ్చటపడి స్వయంగా తీసిన ఫొటో.. టేబుల్ మీద అలా నవ్వుతూనే ఉంది. శ్రీపతిరావుతో విడిపోయాక గత దరిదాపు ముప్పై సంవత్సరాలలోనూ ఒక్కసారైనా అలా స్వచ్ఛంగానూ, విడిపోయాక కూడా తనని ఒక్కసారి కలవాలని ఉందని ఎన్నోసార్లు కబురంపాడు. కానీ, తను అతనికా అవకాశం ఇవ్వలేదు. తమ బిడ్డ చనిపోయిందని తెలిసిన తర్వాత కూడా వెళ్లలేదు.

మరి ఏమిటిది?!! ఇన్నాళ్లూ లేనిది ఇప్పుడు ఎందుకిలా ఇంతబాధగా అనిపిస్తోంది తనకి?! ఐసీయూలో తనని చూస్తూనే.. ఆ కొత్త కాంతితో వింతగా మెరిసి.. అలాగే నిలిచిపోయిన శ్రీపతిరావు చూపులకి తనలోని మానవీయతని నిద్ర లేపగలిగే అంతటి గొప్ప అతీతశక్తి ఆమె పాదాలు తమ నాలుగు సంవత్సరాల కాపురానికి ఫలంగా కలిగిన బిడ్డ తాలూకు గదిలోకి నడిచాయి. గదిలోకి ప్రవేశిస్తూనే ఆమెలోని దుఃఖం వరద పొంగయి బయటికి తన్నుకొచ్చింది. టేబుల్ మీద పటంలో ఉన్న ఆ పాప చుట్టూ అపురూపంగా లభించే అనేక రకాలపూవులు. పటం ముందు కన్నీటితో ఉన్న శ్రీపతిరావు ఫొటోతో కూడిన ఓ లామినేట్ కార్డు. ఆ కార్డులో.. ‘బంగారం.. నువ్వులేని జీవితం నాకు శూన్యంరా చిట్టి తల్లీ! కానీ, నాకు ఇంకా మానసిక, నైతిక పరమైన బంధాలు మిగిలి ఉన్నాయి. వాటికోసం.. దివికేగిన నిన్ను అనునిత్యం తలుచుకుంటూనే.. జీవనం సాగిస్తున్నా నాన్నా’ అని రాసి ఉన్న అక్షరాలు.

పుట్టుకతోనే అనేక ఆరోగ్య సమస్యలతో ఈ లోకంలోకి వచ్చింది ఆ ప్రాణి. సరిగా నడవ లేదు. చేతులతో ఏ వస్తువునీ గట్టిగా పట్టుకోలేదు. చూపు సరిగా ఎటూ నిలవదు. మాటలు సరిగా మాట్లాడలేదు. గట్టిగా అరచి మాట్లాడితే తప్ప వినిపించదు!. ఎంత ప్రేమగా, ప్రాణ సమానంగా చూసుకునేవాడు శ్రీపతిరావు.. ఆ బిడ్డనీ! తను మాత్రం.. ఆ బిడ్డ కంట పడితే చాలు..! రాక్షసిగా మారి.. ఓమై గాడ్!..అక్కడ ఉండలేక హాల్‌లోకి నడిచిన భవాని జ్ఞాపకాలు తను కోల్పోయిన జీవితాన్ని తడుముతూ గతంలోకి సాగాయి..ప్రిన్సిపాల్ అయిన తన తండ్రిమీద కాలేజీ నిధులు అక్రమంగా వాడుకున్నాడని అన్యాయంగా బనాయించిన కేసును వాదించి, ఆయన్ని నిర్దోషిగా నిరూపించిన యువ లాయర్ శ్రీపతిరావు మీద మనసు పడేసుకుంది. అప్పుడే హౌస్ సర్జెన్సీ పూర్తి చేసుకున్న డాక్టర్ భవాని. అంత చిన్న వయసులోనే రోరింగ్ ప్రాక్టీస్ ఉన్న మేధావి లాయర్ అయిన అతన్నే పెళ్లాడాలి అనే నిర్ధారణతో.. తన తండ్రి ద్వారా అతన్ని పెండ్లికి కదిపించింది. సమాజసేవార్థం బ్రహ్మచారిగానే ఉండిపోదలుచుకున్నాడని తెలిసి.. ‘నా అంతటి అందగత్తె, గోల్డ్‌మెడలిస్ట్ అయిన డాక్టర్ ప్రపోజ్ చేస్తే కాదనడమా?!’ అని, పంతం పట్టి.. తనదైన మార్గాల్లో అతనితో స్నేహం పెంచి, తనంటేనూ, పెళ్లంటేనూ ఇష్టపడేలా

పుట్టుకతోనే అనేక ఆరోగ్య సమస్యలతో ఈ లోకంలోకి వచ్చింది ఆ ప్రాణి. సరిగా నడవ లేదు. చేతులతో ఏ వస్తువునీ గట్టిగా పట్టుకోలేదు. చూపు సరిగా ఎటూ నిలవదు. మాటలు సరిగా మాట్లాడలేదు. గట్టిగా అరచి మాట్లాడితే తప్ప వినిపించదు!. ఎంత ప్రేమగా, ప్రాణ సమానంగా చూసుకునేవాడు శ్రీపతిరావు.. ఆ బిడ్డనీ! తను మాత్రం.. ఆ బిడ్డ కంట పడితే చాలు..! రాక్షసిగా మారి.. ఓమై గాడ్!..అక్కడ ఉండలేక హాల్‌లోకి నడిచిన భవాని జ్ఞాపకాలు తను కోల్పోయిన జీవితాన్ని తడుముతూ గతంలోకి సాగాయి..ప్రిన్సిపాల్ అయిన తన తండ్రిమీద కాలేజీ నిధులు అక్రమంగా వాడుకున్నాడని అన్యాయంగా బనాయించిన కేసును వాదించి, ఆయన్ని నిర్దోషిగా నిరూపించిన యువ లాయర్ శ్రీపతిరావు మీద మనసు పడేసుకుంది. అప్పుడే హౌస్ సర్జెన్సీ పూర్తి చేసుకున్న డాక్టర్ భవాని. అంత చిన్న వయసులోనే రోరింగ్ ప్రాక్టీస్ ఉన్న

పుట్టుకతోనే అనేక ఆరోగ్య సమస్యలతో ఈ లోకంలోకి వచ్చింది ఆ ప్రాణి. సరిగా నడవ లేదు. చేతులతో ఏ వస్తువునీ గట్టిగా పట్టుకోలేదు. చూపు సరిగా ఎటూ నిలవదు. మాటలు సరిగా మాట్లాడలేదు. గట్టిగా అరచి మాట్లాడితే తప్ప వినిపించదు!. ఎంత ప్రేమగా, ప్రాణ సమానంగా చూసుకునేవాడు శ్రీపతిరావు.. ఆ బిడ్డనీ! తను మాత్రం.. ఆ బిడ్డ కంట పడితే చాలు..! రాక్షసిగా మారి.. ఓమై గాడ్!..అక్కడ ఉండలేక హాల్‌లోకి నడిచిన భవాని జ్ఞాపకాలు తను కోల్పోయిన జీవితాన్ని తడుముతూ గతంలోకి సాగాయి..ప్రిన్సిపాల్ అయిన తన తండ్రిమీద కాలేజీ నిధులు అక్రమంగా వాడుకున్నాడని అన్యాయంగా బనాయించిన కేసును వాదించి, చేసి, అతని చేత తాళి కట్టించుకుంది.ఆరు నెలలు తిరక్కుండానే తమ మధ్య అభిప్రాయ భేదాలు మొదలయ్యాయి. తన స్వభావానికి పూర్తి వ్యతిరేక స్వభావం అతనిది. లాయర్‌గా అతనూ, డాక్టర్‌గా తనూ నాలుగు చేతులతో బాగా గడించి తమని ఎరిగి ఉన్న బంధువులలోనూ, స్నేహితులలోనూ తామే రిచెస్ట్ అనిపించుకోవాలనేది ఆమె కోరిక. సంఘంలో గౌరవంగా బతకడానికి సరిపోయేంత చాలు.. కనీసం లాయర్‌గా తన స్వీయ కాపురానికి జతగా ఈ భూమ్మీదకి వచ్చిన మరో ప్రాణేమో.. అనేక అనారోగ్య సమస్యలతో పుట్టి, తనకి ఆ కాపురం అంటేనే అసహ్యం పుట్టేలా చేసింది.ఫలితం.. అతను ఎంతగా నచ్చచెప్పినా ససేమిరా అని, విడాకులు పొందిందామె. ఆ తర్వాత అచిర కాలంలోనే డాక్టర్‌గా తను విశేషమైన ఖ్యాతిని గడించడం.. రాష్ట్రంలోనే అత్యంత ధనవంతుడైన బిజినెస్ టైకూన్ దుర్గారావుని తన అందం, డాక్టర్‌గా తనకున్న గొప్ప పేరు ఆకర్షించడం.. అతనే ప్రపోజల్ పంపించడం.. అతనికి రెండవ భార్యగా ఆమె వెళ్లిపోవడం చకచకా జరిగి పోయింది. తమకో కొడుకు కూడా కలిగాడు.

తన భర్త.. నెలలో ఓ అరగంట కూడా మాట్లాడటానికి సమయం దొరకనంతగా.. తనని మరచిపోయి, కోట్లలో లావాదేవీలలో మునిగి ఉండే వ్యాపారస్తుడు. ఎప్పుడు ఏ దేశంలో ఉంటాడో అతనికే తెలియదు.తన కొడుకు.. పై చదువులకి అమెరికా వెళ్లి, అక్కడే ఉద్యోగాన్ని, భార్యనీ సంపాదించుకుని.. తల్లి మాటే మరచిపోయిన స్వార్థప్రాణి.

# పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న

- బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జనవరి 11 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.వొడ్డె వొబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .వొడ్డె వొబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వోబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు దుపట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పీడిత ప్రజలు ఆరాధ్య దైవం, ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు వొడ్డె వొబన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు., వొడ్డె వొబన్న సామాజిక సమానత్వం, శ్రమ విలువలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచారని తెలిపారు.సమాజంలోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతినిఅధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు. బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న చేసిన పోరాటం వీరోచితమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వడ్డే ఓబన్న 219వ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ,వడ్డెర సంఘం ల ఆధ్వర్యంలో కలిపి కలెక్టర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతినిఅధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ గౌడ్. జిల్లా సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గ సాయిలు జిల్లా గౌరవ అధ్యక్షులు పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు ఎల్లయ్య నాయకులు, సంపంగి, వల్లెపు శ్రీను,బిక్షపతి, నర్సింలు, మధు, ఎల్లం, శ్రీశైలం, వెంకట్, సంతోష్, అశోక్ రమేష్ పాపయ్య, వెంకట్, మహేష్, రాజు సంబంధిత అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు, వొడ్డె సంఘ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో భక్తి పారవశ్యం సోమేశ్వర కళ్యాణం, మల్లన్న జాతరలో పాల్గొన్న పటాన్ చెరు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి :11(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆదివారం రామచంద్రాపురంలో శ్రీ సోమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, రుద్రారం గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పుణ్యకార్యక్రమాలకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంటా అంజయ్య హాజరయ్యారు.

- స్వామివారి సేవలో ప్రజాప్రతినిధులు
- ఆలయాలకు చేరుకున్న నాయకులకు అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.-నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని వారు మొక్కులు చెల్లించుకున్నారు. - ఇలాంటి జాతరలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.
- పాల్గొన్న ముఖ్య నాయకులు- ఈ ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, వాలంటీర్ కోఆర్డినేటర్ చిన్న, పటాన్‌చెరు టౌన్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, నవీన్ గౌడ్, రాకేష్, రాగం రమేష్, జన్నాడ శ్రీనివాస్ మరియు పార్టీ కార్యకర్తలు, భక్తులు వేలాదిగా తరలివచ్చి జాతరను జయప్రదం చేశారు.





# ఏడుపాయల ఘనపూర్ అనకట్ట వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ప్రాణాలకు తెగించి కాపాడిన క్యూఆర్ టి-1 టీమ్

- క్యూఆర్ టి-1 సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్ పి శ్రీనివాస రావు.





**పాపన్నపేట,జనవరి,11,మెదక్ టుడే న్యూస్:**

ఆదివారం ఏడుపాయల వనదుర్గామాత దేవాలయం సమీపంలోని ఘనపూర్ అనకట్ట వద్ద, కామారెడ్డి జిల్లాకు చెందిన బసవయ్య అనే వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు ప్రయత్నించాడు.ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న క్యూఆర్ టి--1 సిబ్బంది ఏఆర్ఎస్ఐలు శ్రీనివాస్, సాయిలు తదితర సిబ్బంది పరిస్థితిని అప్రమత్తంగా గమనించి వెంటనే స్పందించారు. ప్రమాదకరమైన నది ప్రవాహంలోకి వెళ్లి,తాడు సహాయంతో చాకచక్యంగా వ్యవహరించి ఆ వ్యక్తిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చి ప్రాణాలను కాపాడారు.ఈసంఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానిక ప్రజలు క్యూఆర్ టి,సిబ్బంది చూపిన ధైర్యసాహసాలు, సమయస్ఫూర్తిని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.జిల్లా ఎస్ పి అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించి, ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడినందుకు క్యూఆర్ టి సిబ్బందిని అభినందించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..